Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు

ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / శుక్రవారం 31 జూలై 2026







## ప్రపంచవ్యాప్తంగా ఐదుభారతీయ భాషలో విడుదలైన 'రామాయణ పార్ట్ 1' ట్రైలర్

నితీశ్ తివారి దర్శకత్వంలో, నమిత్ మల్హోత్రా ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, ఎనిమిది అకాడమీ అవార్డులు (ఆస్కార్®) గెలుచుకున్న విజువల్ ఎఫెక్ట్స్ స్టూడియో డీఎన్ఈజీ, యశ్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ భాగస్వామ్యంతో నిర్మితమవుతున్న 'రామాయణ: పార్ట్ 1' ప్రపంచవ్యాప్తంగా దీపావళి 2026 సందర్భంగా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని అంతర్జాతీయంగా సోనీ పిక్చర్స్, ఉత్తర భారతదేశంలో ధర్మ ప్రొడక్షన్స్ విడుదల చేయనున్నాయి.

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'నమిత్ మల్హోత్రా రామాయణ: పార్ట్ 1' అఫీషియల్ ట్రైలర్‌ను చిత్ర బృందం ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసింది. జూలై 30 తెల్లవారుజామున విడుదలైన ఈ ట్రైలర్ హిందీ, కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చి ప్రపంచవ్యాప్తంగా అభిమానులను, సినీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

## 'శ్రీ శ్రీ' నుంచి 'బొమ్మ బొమ్మ' సాంగ్ రిలీజ్

వెర్సటైల్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రస్తుతం నూతన దర్శకుడు రవి నెలకుదిటి దర్శకత్వంలో రూపొందుతున్న క్రేజీ ఎంటర్‌టైనర్ శ్రీ శ్రీ బిజీగా ఉన్నారు. ప్రతిష్టాత్మక ఎస్ఎల్వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్, నిర్మాణ సంస్థకు 10వ (#SLV10) మైల్ స్టోన్ చిత్రంగా నిలుస్తోంది. ఇషాన్ సక్సేనా ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే తొలిసారి జంటగా నటిస్తున్న ఈ సినిమా ప్రేమ, వినోదం, భావోద్వేగాలతో కూడిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన వర్కింగ్ స్టిల్స్, ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి స్పందన అందుకోగా, తాజాగా ఈ సినిమా మ్యూజికల్ జర్నీని ప్రారంభిస్తూ తొలి పాట 'బొమ్మ బొమ్మ'ను మేకర్స్ విడుదల చేశారు.

రైల్వే స్టేషన్‌లో బెంచ్‌పై కూర్చున్న దుల్కర్ సల్మాన్, ప్లాట్‌ఫామ్‌పైకి పూజా హెగ్డే అడుగుపెట్టిన క్షణమే ఆమెకు మెస్మరైజ్ అవుతాడు . అక్కడి నుంచి ఇద్దరి అందమైన ప్రేమ ప్రయాణాన్ని, ఆనంద క్షణాలను, వారితో పాటు ఉండే ఓ బృందాన్ని ఈ పాటలో అందంగా చూపించారు.



Srillu Dasari



## ఐయామ్ గేమ్ ట్రైలర్ రిలీజ్

మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఐ యామ్ గేమ్'. స్టైలిష్ యాక్షన్ స్పోర్ట్స్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ మూవీ నుంచి తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. 'ఒకడు గెలిస్తే.. ఒకడు ఓడిపోవాలి. ఇల్లులు పోగొట్టుకున్న పేదవాడి నుంచి రాజ్యాలు పోగొట్టుకున్న రాజుల వరకు ఓడిపోయిన వాడు అర్థం చేసుకోలేని ఓ సీక్రెట్ ఉంది. గ్యాంబ్లింగ్‌లో ఉన్న అతి పెద్ద సీక్రెట్' అంటూ దుల్కర్ సల్మాన్ వాయిస్ ఓవర్‌తో స్టార్ట్ అయిన ఈ ట్రైలర్ మొత్తం గ్యాంబ్లింగ్, గేమ్స్, యాక్షన్ ఫైట్‌తో ఫుల్ ఎంటర్‌టైనింగ్‌గా సాగింది. దీంతో విడుదలైన కొద్ది సమయానికే సోషల్ మీడియాలో విశేష స్పందన సొంతం చేసుకుంటూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. కాగా.. ఈ మూవీకి 'ఆర్డీఎక్స్' ఫేమ్ నహాస్ హిదాయత్ దర్శకత్వం వహించగా, కయదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తోంది. సంయుక్త విశ్వనాథన్, మైస్కిన్, ఆంటోనీ వర్గీస్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని వేఫేరర్ ఫిలిమ్స్ బ్యానర్‌పై దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ నిర్మించారు. జేక్స్ బిజోయ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఆగస్టు 20, 2026న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.







## 'లెనిన్' బాక్సాఫీస్ అరాచకం!

అక్కినేని అఖిల్ తాజాగా 'లెనిన్' చిత్రంతో ప్రేక్షకులను అలరించాడు. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించగా, మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించారు. ఎస్.ఎస్. తమన్ సంగీతం అందించిన ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగ వంశీ నిర్మించారు. జూలై 10న విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి సూపర్ హిట్ టాక్ లభించింది. దాంతో బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లు సాధిస్తూ భారీ లాభాలను అందుకుంది. తాజాగా ఈ సినిమా కలెక్షన్లకు సంబంధించిన ప్రత్యేక పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది.

ఆ పోస్టర్‌లో 'లెనిన్' ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించి బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. తొలి రోజుల్లో అద్భుతమైన వసూళ్లు రాబట్టిన ఈ సినిమా, అనంతరం కలెక్షన్లు కాస్త తగ్గడంతో రూ.100 కోట్ల మార్కును చేరుకోవడం కష్టమేనని ట్రేడ్ వర్గాలు భావించాయి. అయితే ఆ అంచనాలను తలకిందులు చేస్తూ ఈ చిత్రం రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరినట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / శుక్రవారం 31 జూలై 2026






Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / శుక్రవారం 31 జూలై 2026


# జూలై 31 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో 'పోలీస్ కంప్లైంట్' స్ట్రీమింగ్

## తెలుగు, కన్నడ భాషల్లో జూన్‌లో విడుదలైన చిత్రం

## 300 థియేటర్‌లలో విడుదలై హిట్ టాక్

హారర్-యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న 'పోలీస్ కంప్లైంట్' చిత్రం ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. జూన్‌లో థియేటర్లలో విడుదలై మంచి స్పందనతో పాటు సానుకూల సమీక్షలు అందుకున్న ఈ చిత్రం, ఈ శుక్రవారం (జూలై 31) నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది.




తెలుగు, కన్నడ భాషల్లో దాదాపు 300 థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. విడుదలైన తొలి రోజు నుంచే హారర్, యాక్షన్, థ్రిల్లర్ అంశాల సమ్మేళనంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ సినిమాకు విమర్శకుల నుంచి ప్రశంసలు లభించాయి. ప్రముఖ సినీ వెబ్‌సైట్లలోనూ, ×వీణఎలోనూ మంచి రేటింగ్‌లు, పాజిటివ్ రివ్యూలు సొంతం చేసుకుంది.

టాలీవుడ్ సిల్వర్ స్క్రీన్‌పై హారర్, థ్రిల్లర్, యాక్షన్ అంశాలను వినూత్నంగా మిళితం చేస్తూ రూపొందిన ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర, కృష్ణసాయి, రాగిణి ద్వివేది ప్రధాన పాత్రలు పోషించారు. ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలకృష్ణ మహారాణా నిర్మించగా, క్రియేటివ్ డైరెక్టర్ సంజీవ్ మేగోటి దర్శకత్వం వహించారు. వరలక్ష్మి శరత్‌కుమార్ తన కెరీర్‌లోనే తొలిసారిగా చేసిన ఎంటర్‌టైన్‌మెంట్ ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. దానికి తోడు నవీన్ చంద్ర యాక్టింగ్ కూడా ప్రేక్షకులను అలరిస్తుంది.

ఈ చిత్రంలో "చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ" అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌ను హారర్ థ్రిల్లర్ రూపంలో దర్శకుడు సంజీవ్ మేగోటి ఆవిష్కరించారు. హారర్, మిస్టరీ, యాక్షన్ అంశాలను సమతుల్యంగా మేళవిస్తూ ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా తీర్చిదిద్దారు. ముఖ్యంగా, సూపర్ స్టార్ కృష్ణకు నివాళిగా రూపొందించిన కృష్ణసాయి నటించిన ప్రత్యేక గీతం అభిమానులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మూఢనమ్మకాల నేపథ్యంలో కర్మ సిద్ధాంతాన్ని థ్రిల్లింగ్ కథనంతో చూపించిన 'పోలీస్ కంప్లైంట్' హారర్, యాక్షన్, థ్రిల్లర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు థియేటర్లలో మంచి అనుభూతిని అందించింది. ఇప్పుడు అదే ఉత్కంఠభరిత అనుభవాన్ని జూలై 31 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, కన్నడ భాషల్లో ఇంట్లోనే ఆస్వాదించే అవకాశం ప్రేక్షకులకు లభిస్తుంది.

నిర్మాత: బాలకృష్ణ మహారాణా
బ్యానర్: ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్
దర్శకత్వం: సంజీవ్ మేగోటి
డీవోపీ: ఎస్.ఎన్. హరీష్ సొండెకొప్ప
ఎడిటర్: అనుగోజు రేణుకాబాబు
ప్రొడక్షన్ డిజైనర్: కొండపనేని మురళీధర్
సంగీతం: ఆరోహణ సుధీంద్ర, సంజీవ్ మేగోటి, సుధాకర్ మారియో
ఫైట్స్: డ్రాగన్ ప్రకాష్, రవితేజ
సౌండ్ డిజైనింగ్: దొంతం ప్రవీణ్ రెడ్డి
వీఎఫ్ఎక్స్: మ్యాజిక్ లూమ్ విజయ్
పీఆర్ఓ: అశోక్ దయ్యాల.



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / శుక్రవారం 31 జూలై 2026







Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు

ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 /శుక్రవారం 31 జూలై 2026




# అపోలో ప్రొడక్షన్స్

## 108 మెట్రో రెసిడెన్సీ, రాజభవన్ రోడ్డు, హైదరాబాద్

ఈ బ్యానరు కింద కొక్కరకొ , మా తల్లి గంగమ్మ శివలింగాపురం, లిటిల్ హార్ట్స్ తదితర చిత్రాలను నిర్మించిన ఈ బ్యానరులో శ్రీ కృష్ణదేవరాయులు బయోగ్రఫీ చిత్రాన్ని నిర్మించాలని ప్రయత్నంలో ఉన్నాము. ఈ సినిమాకు కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే తయారు చేసి పంపినచో మాకు నచ్చిన కథకు మా కమిటీ నిర్ణయించిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. కాబట్టి ఎవరైనా ఈ కథను రాశి డిటిపి చేసి ఈ పై అడ్రస్‌కు గాని మా మెయిల్‌కు గాని పంపవలెను...

కొత్త నటీనటులు మరియు పాత నటీనటులతో సినిమా తీయబడును. నటనలో అనుభవం ఉన్నవారు వారి ఫోటోలతో డిటిపి చేసి పై అడ్రస్‌కు పంపవలెను.

**Mail ID: rvswamy4@gmail.com**